మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

సకాలంలో రుణాలు చెల్లించాలి

కౌడిపల్లి, జూలై 19: బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మహిళా సంఘాలు సకాలంలో చెల్లించాలని ఎస్‌బీఐ మేనేజర్ నరసింహులు తెలిపారు. శుక్రవారం కౌడిపల్లిలోని ఐకేపీ కార్యాలయంలో సభ్యులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఏపీఎం సంగమేశ్వర్, శ్రీనిధి ఆర్ఎం గంగారం, అసిస్టెంట్ మేనేజర్ రజిత, సీసీలు రమేశ్, నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డిపో మేనేజర్‌గా సురేఖ

నర్సాపూర్, జూలై 19: నర్సాపూర్ ఆర్టీసీ డిపో ఇన్‌ఛార్జి మేనేజర్‌గా సురేఖ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్తున్న సుధకు వీడ్కోలు పలుకుతూ, సురేఖకు స్వాగతం పలుకుతూ సన్మానించారు. కార్యక్రమంలో సిస్టమ్ ఇన్‌చార్జి వెంకట్‌గౌడ్, కంట్రోలర్ రాంప్రసాద్ గౌడ్, డిపో స్టోర్ ఇన్‌చార్జి శ్రీనివాస్, కండక్టర్ శేఖర్ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 10ని రద్దు చేయాలి

నర్సాపూర్, జూలై 19: జీవో 10ని రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు శుక్రవారం ఛలో హైదరాబాద్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు ఉన్నారు.

డీఏను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

రామాయంపేట, జూలై 19: ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏను వెంటనే అందించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జడ్పీహెచ్ఎస్ (బాలికలు) ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. టీచర్లకు 50 శాతం ఫిట్‌మెంటుతో కూడిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలన్నారు. ఆయన వెంట అసోసియేట్ అధ్యక్షుడు ఆశయ్య, మహిళా అధ్యక్షులు స్వరూపరాణి తదితరులు ఉన్నారు.

23న ఏడీదుల ఎల్లమ్మ ఉత్సవాలు

రామాయంపేట, జూలై 19: ఈనెల 23న ఏడీదుల ఎల్లమ్మ వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని ఉత్సవాలకు సిద్ధం చేస్తున్నారు.

'అమ్మ మాట అంగన్‌వాడీ బాట'

రామాయంపేట, జూలై 19: రామాయంపేటలోని 12, 11, 15వ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సృజన, మధునాల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు.

వెల్దుర్తిలో దొంగల హల్‌చల్

- మూడిండ్లలో చోరీ, మరో రెండిండ్లలో యత్నం

చిందరవందరగా పడి ఉన్న బీరువాలోని బట్టలు, వస్తువులు

వెల్దుర్తి, జూలై 19: వెల్దుర్తిలో గురువారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. పట్టణంలోని గ్రామ పంచాయతీ వీధుల్లో మూడిండ్లలో చోరీకి పాల్పడడంతో పాటు మరో రెండిండ్లలో చోరీకి యత్నించారు. ఇందులో అవుసుల నాగమణి ఇంట్లో రూ.8 వేలు, రజియా ఇంట్లో రూ.4 వేలు, 8 తులాల వెండి పట్టీలు, కిష్టంగారి రాజయ్య ఇంట్లో రూ.8 వేల నగదు చోరీ చేశారు. మరో రెండు ఇండ్లలో చోరీకి యత్నించారు. ఈ విషయం ఎస్సై నవతకు తెలుపడంతో ఘటనా స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. అనంతరం మెదక్ నుంచి వచ్చిన క్లూస్ టీం చోరీకి గురైన ఇండ్లకు వెళ్లి ఆధారాలు సేకరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈదురు గాలులతో వర్షం

చిన్నశంకరంపేట, జూలై 19: మండలంలోని గురువారం అర్ధరాత్రి ఈదురు గాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. జంగరాయిలో ఈదురు గాలులకు విద్యుత్ తీగలపై చెట్టు పడడంతో సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం 8 గంటల వరకు విద్యుత్ సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులుపడ్డారు. గజగట్లపల్లి, శాలిపేట, రుద్రారం, మల్లుపల్లి, కొండాపూర్, టి.మాందాపూర్ తదితర గ్రామాల్లో వర్షం కురిసింది.

రైతులను వంచిస్తున్న కాంగ్రెస్

నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- పంట రుణమాఫీ సంబురాలు కాదు
- రైతు భరోసా ఎగ్గొట్టే కార్యక్రమం
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, జూలై 19: కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ అంటూ రైతులను వంచిస్తున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేపట్టిన పంట రుణమాఫీ సంబురాలు కావని, కేవలం రైతు భరోసా ఎగ్గొట్టే కార్యక్రమంలా కండ్లకు కట్టినట్లు కనబడుతున్నదని ఆమె ఎద్దేవా చేశారు. శుక్రవారం నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత రుణమాఫీని ఏకకాలంలో చేశామని రేవంత్‌రెడ్డి గొప్పలు చెబుతున్నాడని, రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలోనే రూ.లక్ష రుణమాఫీ చేశారని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీని కూడా విడతల వారీగా రుణమాఫీ చేస్తున్నాడన్నారు. పదేండ్లలో రుణమాఫీ జరగలేదని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, వాళ్లకు కండ్లుండి కనిపంచలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఐదేండ్లకు రుణమాఫీ చేస్తామని చెప్పి, చేశామన్నారు. నిన్నటి ఐదేండ్లలో వాయిదా పద్ధతిలో రూ.20 వేలు, రూ.50 వేలు, రూ.75 వేలు మాఫీ చేశామన్నారు. ఎన్నికల కంటే ముందు మిగతా రుణాన్ని మాఫీ చేస్తానని డబ్బులు రెడీ చేసుకున్నాక కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిలిపేశారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన రుణమాఫీలో చాలా మందికి లక్ష వరకు కాలేదని రైతులు ఫోన్లు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తప్పకుండా నిరసనలు ఎదురవుతాయన్నారు. గోల్డ్ లోన్స్, మార్టిగేజ్, దీర్ఘకాలిక పంటల రుణాల్లాంటివి మాఫీ చేయకుండా కేవలం స్వల్పకాలిక రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. కేసీఆర్ ఆనాడు కేవలం పట్టాపాస్ బుక్ చూసి మాత్రమే రైతులకు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. నేడు అన్ని విధాలా ఇబ్బందులకు గురిచేస్తూ కండీషన్లు పెట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ 14 సార్లు రూ.లక్ష కోట్ల వరకు రైతుబంధు వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు వేయాల్సి ఉండగా ఒక్కసారి కూడా వేయలేదన్నారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ఉన్నప్పటికీ మెదక్ ఎమ్మెల్యే ఫొటో పెట్టి కార్యక్రమాలు చేయడం ప్రజాప్రతినిధులపై అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తెలుస్తుందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమోద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సత్యంగౌడ్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, షేక్ హుస్సేన్, రింగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహికులు ఆవిష్కరణలు పంపాలి

- ఈ డిస్ట్రిక్ మేనేజర్ సందీప్

సమావేశంలో మాట్లాడుతున్న ఈ డిస్ట్రిక్ మేనేజర్ సందీప్

మెదక్ మున్సిపాలిటీ, జూలై 19: ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలను ఆగస్టు 3వ తేదీలోగా పంపాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ సందీప్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీవోలు, డీఎల్పీవో, డీపీవోలకు ఇంటింటా ఇన్నోవేషన్ -2024 పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీవో, డీపీవో, డీఎల్పీవోలు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై గ్రామ పంచాయతీల్లో సమావేశం నిర్వహించి, విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల విడిది గల వీడియో, ఆవిష్కరణకు చెందిన 4 ఫొటోలు, ఆవిష్కర్త పేరు, సెల్ నంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలన్నారు. సమావేశంలో డీపీవో యాదయ్య, డీఆర్డీవో శ్రీనివాస్‌రావు, ఇంటింటా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ శరత్ పాల్గొన్నారు.

అంతరిక్ష ఉపగ్రహాలపై విద్యార్థులకు అవగాహన

- డీఈవో రాధాకిషన్

విద్యార్థులతో కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ సభ్యులు

శివ్వంపేట, జూలై 19: శివ్వంపేట జడ్పీహెచ్ఎస్‌లో కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అంతరిక్ష ఉపగ్రహాలు, రాకెట్ల అభివృద్ధి తయారీపై ఇస్రో ప్రతినిధుల బృందం డీఈవో రాధాకిషన్ సమక్షంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ అంతరిక్షంలోకి ఇస్రో సంస్థ ఎన్నో ఉపగ్రహాలు పంపించిందన్నారు. చంద్రయాన్-1, చంద్రయాన్-2, సూర్యయాన్ వంటి రాకెట్లు తయారు చేసి ప్రపంచ దేశాల్లో భారత్‌ను ముందుంచారన్నారు. శాటిలైట్ ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. విద్యార్థులు కష్టపడి చదివి దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలను వినియోగించుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఇస్రో ఎస్పీ వోడీ గణేషన్, టెక్నికల్ ఆఫీసర్ రామయ్య, ఎంఈవో బుచ్చనాయక్, కృషి విజ్ఞాన్ సంస్థ చైర్మన్ లక్ష్మీకాంతారావు, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా, అక్కమొల్ల మైసయ్యయాదవ్, భవన్నగారి శ్రీనివాస్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, ఉన్నత పాఠశాల హెచ్ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా డబ్బులతో రుణమాఫీ

చేగుంటలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడు మైలరాం బాబు

చేగుంట, జూలై 19: రైతు భరోసా డబ్బులను పంట రుణమాఫీకి మళ్లించారని చేగుంట మాజీ జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ నార్సింగి మండల అధ్యక్షుడు మైలరాం బాబు విమర్శించారు. శుక్రవారం చేగుంటలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏటా రెండు పంటలకు రైతు బంధు అందేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా రైతు భరోసా జమకావడం లేదన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు లక్ష లోపు మొదటి విడత అంటూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. లక్షలోపు పంట రుణమాఫీ చాలా మంది రైతులకు రాలేదని, దీంతో వారు అయోమయానికి గురవుతున్నారన్నారు. రైతు బంధు డబ్బులు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అడ్డుగా వస్తున్నాయని అడ్డంగా నరికేశారు

నరికిన చెట్లను పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

చిన్నశంకరంపేట, జూలై 19: మొక్కలను నాటాలని ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చిస్తుంటే, పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను అడ్డంగా ఉన్నాయని నరికేయిస్తున్నారు. చిన్నశంకరంపేట, రుద్రారం శివారులను కలుపుతూ ఉన్న శ్రీరాజ్ స్టీల్ పరిశ్రమ, అనుఫాస్టనెరస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమన్యాలు పరిశ్రమకు సరఫరా అయ్యే విద్యుత్ తీగలకు చెట్టుకొమ్మలు అడ్డుగా వస్తున్నాయని, ఏకంగా చెట్లనే పూర్తి నరికేశారు. విద్యుత్ తీగలకు తగలకుండా చెట్టు చివరి కొమ్మల భాగాలు తొలిగిస్తే సరిపోతుంది. కానీ పూర్తిగా చెట్లను నరికేయడంతో గ్రామస్తులు పరిశ్రమల వారిపై మండిపడుతున్నారు. మొత్తం 38 చెట్లను నరికివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశ్రమ వారికి సహకరిస్తున్నారు కాబట్టే విచ్చలవిడిగా ఇలాంటి పనులు చేస్తున్నారని వారు ఆరోపించారు. రుద్రారం పంచాయతీ కార్యదర్శి అనురాధ నరికిన చెట్లను పరిశీలించి పరిశ్రమ యాజమాన్యాలకు నోటీసులు అందజేశారు. సమాచారం ఇవ్వకుండా చెట్లు నరకడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సంపదకు నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యుత్‌శాఖ ఏఈ సతీశ్‌ను వివరణ కోరగా తమ సిబ్బంది కేవలం విద్యుత్ తీగలకు తగిలిన చెట్ల కొమ్మలను మాత్రమే తొలిగిస్తారన్నారు. విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124

OLD AGE HOME

★ ఒంటిగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అక్రమ బ్లాస్టింగ్‌లు చేస్తే కఠిన చర్యలు

బ్లాస్టింగ్ చేస్తున్న ట్రాక్టర్‌ను, సామగ్రిని అదుపులోకి తీసుకుంటున్న రెవెన్యూ అధికారులు

శివ్వంపేట, జూలై 19: అక్రమంగా బ్లాస్టింగ్‌లు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి తహసీల్దార్ షషీయొద్దీన్ అన్నారు. శుక్రవారం నమస్తే తెలంగాణలో వచ్చిన 'అక్రమ బ్లాస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలి' అనే కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. శుక్రవారం ఇన్‌చార్జి తహసీల్దార్ ఆదేశాల మేరకు శివ్వంపేట పెద్దచెరువు సమీపంలో ఉన్న రాజసులోచన ఫామ్స్‌లో జరుగుతున్న బ్లాస్టింగ్‌ల పరిసరాలు, పనిముట్లు, ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించినట్లు ఆర్ఐలు కిషన్, సునీల్ తెలిపారు. అనుమతులు లేకుండా బ్లాస్టింగ్‌లు చేస్తే ఉపేక్షించేది లేదని వారు తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్

నర్సాపూర్, జూలై 19: కొర్రీలు, కోతలు పెడుతూ అందరికీ పథకాలు అందకుండా కాంగ్రెస్ సర్కారు నాటకాలు ఆడుతున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీయాదవ్ విమర్శించారు. శుక్రవారం నర్సాపూర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. అరకొర రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ దవాఖానలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. జీపీలకు నిధులు లేక పారిశుధ్యం పడకేసిందన్నారు. చెత్త ట్రాక్టర్లు మూలకు పడ్డాయన్నారు. భేషరతుగా రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు అర్హులందరికీ అమలు చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు చిన్న రమేశ్‌గౌడ్, రమణారావు, కౌన్సిలర్లు సురేశ్, యాదగిరి, రాజేందర్, ఆంజిగౌడ్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

చేగుంటలో మొక్కలు నాటుతున్న మండల ప్రత్యేక అధికారి బ్రహ్మాజీ తదితరులు

చేగుంట, జూలై19: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మండల ప్రత్యేక అధికారి బ్రహ్మాజీ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా చేగుంట ఆదర్శ పాఠశాల, వడియారంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి పచ్చదనం, పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏపీవో శ్వేత, ఈవో నాగభూషణం పాల్గొన్నారు.

తపాలా సేవలపై విద్యార్థులకు అవగాహన

సదస్సులో మాట్లాడుతున్న పోస్టుమాస్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 19: తపాలా శాఖలో చిన్న మొత్తాల పొదుపు ఖాతాలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, పైనాన్సియల్ సర్వీసెస్, పాస్‌పోర్ట్, ఆధార్ సేవలు అందిస్తున్నట్లు పోస్టుమాస్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మెదక్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తపాలా సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో ప్రిన్సిపాల్ హుస్సేన్, అధ్యాపకులు శరత్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

8వ రోజుకు రైతుల రిలే నిరాహార దీక్ష



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రైతులు

నర్సాపూర్, జూలై 19: కొండపోచమ్మ కాల్వ నిర్మాణం చేపట్టొద్దని డిమాండ్ చేస్తూ నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 8వ రోజుకు చేరుకున్నది. ఈ దీక్షలో నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట, లింగాపూర్, బ్రాహ్మణపల్లి, చిన్నచింతకుంట రైతులతో పాటు శివంపేట్ మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన రైతులు తదితరులు కూర్చున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నిజాంపేట, జూలై 19: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ హిమాంబి (70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డి, దుబ్బరాజగౌడ్ ఆమె అంత్యక్రియలకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

కుట్టు మిషన్‌తో మహిళలకు ఉపాధి

చేగుంట, జూలై 19: మండలంలోని వడియారంలో చేగుంట ఐకేపీ ఏపీఎం లక్ష్మీనర్సమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ కేంద్రంలో యూనిఫాం, డ్రెస్‌ల తయారీని నార్సింగి ఐకేపీ ఏపీఎం అశోక్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు.

టిప్పర్ కింద నుజ్జునుజ్జైన వాహనాలు

అదుపు తప్పిన టిప్పర్

నిజాంపేట, జూలై 19: కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ లారీ (AP 29 AV 8563) బ్రేక్ ఫెయిలై అదుపు తప్పిన ఘటన నిజాంపేటలోని నూతన బస్టాండ్ వద్ద శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బస్టాండ్‌లోని దుకాణ సముదాయల వైపు టిప్పర్ దూసుకెళ్లడంతో అక్కడ ఆపిన రెండు ద్విచక్ర వాహనాలపై నుంచి వెళ్లింది. దీంతో ద్విచక్ర వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారికి సర్ధిచెప్పారు.

అనారోగ్యంతో గురుకుల ప్రిన్సిపాల్ మృతి

సరళాదేవి (ఫైల్)

రామాయంపేట, జూలై 19: అనారోగ్యంతో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరళాదేవి(56) హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ దవాఖానలో శుక్రవారం మృతిచెందింది. రామాయంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరళాదేవి నాలుగేండ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల కలెక్టర్ ఆమెకు సెలవులు మంజూరు చేశారు. దీంతో ఆమె హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్సలు పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందింది.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామాయంపేట, జూలై 19: మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల రాజవ్వ (60) అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం ఆమె అంత్యక్రియలకు రూ.4 వేల నగదును గట్టు ప్రశాంత్ బాధిత కుటుంబీకులకు అందజేశారు.

హనుమాన్ ఆలయానికి రూ.25వేల విరాళం

చిలిపిచెడ్, జూలై19: మండలంలోని గౌతాపూర్‌లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళాన్ని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL, JUNIOR CIVIL JUDGE AT MEDAK

O.S. No. 368 of 2022

Between:
Kichigari Hamsa, W/o. Ramulu, Age 42 Years, H.No. 5-136/1, ToopranTown and Mandal, Medak District. ...Plaintiff
AND
1. The Tahasildar, Toopran Mandal, Medak District.
2. All Concerned (IN REM) ...Defendants
To.
All concerned.

The plaintiff filed above case for declaration of legal heirs of Sargala Devaiah @ Pochaiah, the same is posted to 29-08-2024 to call to for objections from general public, if any person objecting the same shall appear before the Hon'ble 1st Addl. Junior Civil Judge at Medak on **29-08-2024** at **10-30** AM personally or through a duly authorized counsel, failing which the court shall proceed the matter as per the material and record available with the Court under law.

//BY ORDER OF THE COURT//

Sd/- M. ASHOK, Advocate, Toopran Medak District. Ph. 9440832739

IN THE COURT OF THE HON'BLE PRIL/ADDL, JUNIOR CIVIL JUDGE AT MEDAK

O.S. No. 130 of 2022

Between:
Kammari Sathyanarayana and others ... Plaintiffs
AND
Achagoni Prabhakar and Others ... Defendants
To.
Surampally Sathyanarayana
S/o Sailu, Aged 40 Years.
Occ: Agriculture,
R/o. Chetla Thimmaipally Village, Masaipet Mandal, Medak District.
(Defendant No. 5)

Whereas the plaintiffs above named filed the suit against you for Declaration of Title, in correction of entries in the Revenue records and incorporating in the name of plaintiffs in the Revenue records and declare sale deed Doc. No 355/2006 is null and void and not binding the plaintiffs. The case is posted to **24-07-2024** at **10-30** AM for your appearance either in person or through an Advocate to reply. Take notice that in default of your appearance on the said date, the case will be decided ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //

Sd/- M. ASHOK, Advocate, Toopran, Medak District. Ph. 9440832739